**International Biodiversity conference from 1st to 19th October 2012 in Hyderabad**

**అంతర్జాతీయ జీవవైవిధ్యం సదస్సు హైద్రాబాద్ లో జరగనుంది**

The International Bio-diversity conference, referred to as 'CoP 11' (conference of parties), being held in Hyderabad for 19 days from October 1, will be one of the biggest events of Andhra Pradesh in the recent times.

Presidents, Prime Minister and other dignitaries from various countries are likely to attend it along with an estimated 10,000 delegates, representing 200 nations. According to initial estimates, a sum of Rs. 300 crore will be sanctioned by the Centre.

A meeting convened here on 24th May 2012 by Chief Minister N. Kiran Kumar Reddy on arrangements being made for the conference, identified Hyderabad International Convention Centre and Hi-Tex Convention Centre as the venues for the event.

అంతర్జాతీయ 'జీవ వైవిధ్య' సదస్సుకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని ముఖ్యమంత్రి ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రతినిధులను ఆకర్షించే విధంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడానికి అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సి.ఎం. ఆదేశించారు. 24 మే 2012 న సచివాలయంలో సదస్సుపై సి.ఎం. ఉన్నతాధికారులతో సమీక్షించారు.

సదస్సులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పంకజ్ ద్వివేది తో పాటు అడవులు, ఆర్థిక, మున్సిపల్, పరిశ్రమలు, పర్యాటకం, ఆరోగ్యశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. అక్టోబర్ ఒకటో తేది నుంచి 19 వరకు జరిగే ఇలాంటి సదస్సు స్వతంత్ర భారత దేశంలో ఎప్పుడూ జరగలేదని, సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆదేశించారు.

193 దేశాల ప్రతినిధులు పాల్గొంటున్న ఈ సదస్సుకు దాదాపు 10 దేశాల అధినేతలు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. సదస్సు ప్రారంభమయ్యే లోపు రోడ్లు, గ్రీనరీ,

విద్యుద్దీకరణ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. సదస్సు జరిగే హైటెక్స్ వేదికకు, వేదిక నుంచి ముఖ్యమైన హోటళ్ళు, పర్యాటక ప్రాంతాలకు వెళ్ళే 125 కిలోమీటర్ల పొడవైన 22 రోడ్లను అభివృద్ధి పరుస్తున్నామని జీ.హెచ్.ఎం.సి అధికారులు తెలిపారు. పెద్ద పార్కులు, థీమ్ పార్కులు, సిటీ పార్కులు, ల్యాండ్ స్కేప్ లను అభివృద్ధిపరుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని సంస్కృతి, వారసత్వాలను వివరించే చిత్రాలు పెయింటింగ్స్ ను ఏర్పాటు చేస్తున్నామని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.